
ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com





తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | మంగళవారం | 03.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

## సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన : సీఎం రేవంత్

- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్




హైదరాబాద్,డిసెంబర్ 02 ప్రజాభూమి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు మిగతా 2లో...

# ‘ప్రగతి’తో అభివృద్ధి పరుగులు

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- ‘ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




న్యూఢిల్లీ, డిసెంబర్ 02 ప్రజాభూమి

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. ‘ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. ‘ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు ‘అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడిరచాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మిగతా 2లో..

## అన్ని పార్టీల లోక్‌సభా పక్ష నేతలతో

# లోక్‌సభ స్పీకర్ భేటీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 02 ప్రజాభూమి

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని లోక్‌సభ స్పీకర్ ఛాంబర్ సమావేశం జరుగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి సభాకార్యకలాపాలు జరగకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టడం, స్పీకర్ సభను వాయిదా వేయడం జరుగుతోంది. దాంతో పార్లమెంట్‌లో చర్చ చేపట్టడం ప్రభుత్వానికి ఇష్టం లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓంబిర్లా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మిగతా 2లో..

## మహిళలు ఏమైనా

# కుందేళ్లా?

- పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదు
- మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి ఆగ్రహం




హైదరాబాద్,డిసెంబర్ 02 ప్రజాభూమి

వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నాడని, మిగతా 2లో...

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

- పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ
- మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమే : డీజీపీ జితేందర్‌రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్ 02 ప్రజాభూమి

ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయ వాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి మిగతా 2లో...

## కూరగాయాల వ్యాపారులపైకి

# దూసుకెళ్ళిన లారీ

- నలుగురు దుర్మరణం..
- పలువురికి తీవ్ర గాయాలు
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్

2లో



# మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

- కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన
- నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి

2లో



# 'ప్రగతి'తో అభివృద్ధి పరుగులు

మొదటిపేజీ తరువాయి

సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢీల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడిరది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయి నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

## అన్ని పార్టీల లోక్‌సభా పక్ష నేతలతో లోక్‌సభ స్పీకర్ భేటీ

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశం కొనసాగుతోంది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లను స్పీకర్ కోరనున్నట్లు సమాచారం. కాగా పార్లమెంట్‌లో గౌతమ్ అదానీ వ్యవహారంపైన, మణిపూర్ అంశంపైన, సంభాల్, అజ్మీర్ ఘటనలపైన, నిరుద్యోగ సమస్యపైన ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. గత ఐదు రోజులుగా ప్రతిపక్షాలు ఇవే అంశాలపై చర్చకు పట్టుబడుతుండగా స్పీకర్ సభను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇవాళ్టి ఫ్లోర్ లీడర్ల సమావేశం తర్వాతనైనా లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగుతాయో లేదో చూడాలి.

## కూరగాయాల వ్యాపారులపైకి దూసుకెళ్ళిన లారీ

హైదరాబాద్,డిసెంబర్ 02 ప్రజాభూమి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజ్ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోట చేసుకుంది. అదుపు తప్పిన లారీ ఇక్కడ కూరగాయల అమ్మేవాళ్లపైకి దూసుకెళ్లింది. ప్రాథమిక సమాచారం ప్రకారం నలుగురు మృతి చెందారు.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 15 మంది వరకు గాయపడ్డారు.. గాయపడిన వారిని చికిత్స కోసం తరలించారు..

హైదరాబాద్ - బీజాపుర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారి పైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో అతడిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. హైదరాబాద్ లో అన్లోడ్ చేసి తిరిగి వికారాబాద్ వెళ్తున్న క్రమంలో లారీ అదుపుతప్పడంతో ఈ ఘటనకు చోటుచేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

**రేవంత్ దిగ్భ్రాంతి..**

చిరు వ్యాపారులపైకి లారీ దూసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని అధికారులను ఆదేశించారు

## మైనారిటీలపై భారత్‌లోనూ దాడులు

- భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య పెద్ద తేడా లేదు

- మెహబూబా ముఫ్తీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 02 ప్రజాభూమి



బంగ్లాదేశ్ లో మైనారిటీ హిందువులపై దాడులు జరుగుతున్నాయి.. అదేవిధంగా భారత్ లోనూ మైనారిటీలపై దాడులు జరిగితే ఇక ఈ రెండు దేశాల మధ్య తేడా ఏమున్నట్టు? అంటూ జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ సంచలన వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 24న ఉత్తరప్రదేశ్ లోని సంభాల్ లో జరిగిన హింసను ప్రస్తావిస్తూ ముఫ్తీ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలకులు దేశాన్ని 1947 నాటి కాలం వైపు నడిపిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో యువతకు ఉద్యోగాలు లేవు, తగినన్ని ఆసుపత్రులు లేవు, సరైన విద్యావకాశాలు లేవని గుర్తుచేశారు. పాడైపోయిన రోడ్లను బాగుచేయాల్సిన పాలకులు ఆ విషయం పక్కన పెట్టి ఆలయాల ఆనవాళ్ల కోసం మసీదులను కూల్చి ఆ శిథిలాల్లో వెతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంభాల్ తరహాలోనే అజ్మీర్ దర్గాపైనా వివాదం సృష్టించారని, ఆలయ స్థలంలో దర్గాను నిర్మించారని కొంతమంది కోర్టుకెక్కారని చెప్పారు. మతసామరస్యానికి వేదికగా నిలిచే అజ్మీర్ దర్గాలో సర్వే పేరుతో తవ్వకాలకు సిద్ధమవుతున్నారని ముఫ్తీ మండిపడ్డారు. మైనారిటీలపై దాడుల విషయంలో ఇండియాకు, బంగ్లాదేశ్ కు తేడా కనిపించడంలేదని అన్నారు. ఉత్తరప్రదేశ్ సంభాల్ లోని షాహి జామా మసీద్ ఉన్న స్థలంలో గతంలో ఓ ఆలయం ఉండేదని, దానిని కూల్చేసి మసీదును కట్టారని యూపీ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిని విచారించిన కోర్టు.. మసీదు స్థలంలో సర్వే చేయాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో అధికారులు సర్వే చేయడానికి ప్రయత్నించగా స్థానిక ముస్లింలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన గొడవలో పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు చనిపోయారు. దీంతో సంభాల్ ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనను ప్రస్తావిస్తూ మైనారిటీలపై మన దేశంలోనూ దాడులు జరుగుతున్నాయంటూ ముఫ్తీ ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

మొదటిపేజీ తరువాయి



ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్‌ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్‌ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

మొదటిపేజీ తరువాయి

తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్‌హెచ్‌ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను నేటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై డీజీపీ జితేందర్ రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడిరచారు. హైకోర్టు, ఎన్‌హెచ్‌ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్‌కౌంటర్ కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్ ప్లెస్ నోట్‌లో వివరాలు వెల్లడిరచారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్‌లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్ బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్‌కౌంటర్ ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్‌కౌంటర్ జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

## మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

హైదరాబాద్,డిసెంబర్ 02 ప్రజాభూమి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.'

## మహిళలు ఏమైనా కుందేళ్లా?

మొదటిపేజీ తరువాయి

కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్ల ఎంతమంది పిల్లలను పెంచగలరు? అని ప్రశ్నించారు. అలా మాట్లాడేవారి అనుభవాలు ఏమిటో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న ధరలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాల్కెతే చికిత్సకయ్యే ఖర్చు భారీగా ఉంటోందన్నారు.

## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్




సిద్దిపేట,డిసెంబర్ 02 ప్రజాభూమి

సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రిరక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

## వాటర్ లాగింగ్స్ లేకుండా చూడాలని.. ట్రాఫిక్ ఇష్యూస్ పరిశీలించిన సీఎం రేవంత్



హైదరాబాద్,డిసెంబర్ 02 ప్రజాభూమి

హైదరాబాద్ రాజ్‌భవన్ రోడ్డు మార్గంలో లేక్‌వ్యూ అతిథి గృహం వద్ద వరద నియంత్రణ కోసం నిర్మిస్తున్న రెయిన్ వాటర్ సంప్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు చిన్నపాటి వరదొచ్చినా నగరంలో చాలాచోట్ల రోడ్లు జలమయమై ట్రాఫిక్‌తో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా, గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద వెంటవెంటనే నీరు వెళ్లేలా శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి గతంలో ఆదేశించారు. ఆ పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వచ్చే వర్షా కాలం నాటికి అన్ని చోట్లా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రెయిన్ వాటర్ సంప్‌ల డిజైన్‌లో అవసరమైన మార్పులను అధికారులకు సూచించారు. ఈ పనుల పరిశీలన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తితో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ మోసం పై గర్జించిన మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు

- కొత్తగట్టు నుండి అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్





కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు, వాగ్దానాలు ఇచ్చి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆందోళన బాటపట్టారు. సోమవారం రోజున శంకరపట్నం మండలం కొత్తగట్టు, తాడికల్ ,గట్టుదుద్దనపల్లి, చెంజర్ల , మానకొండూర్, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపెల్లి, ఇందిరానగర్ రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, మహాత్మా నగర్ , ఎల్ ఎండి కాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఆయా గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాహన ర్యాలీని కొనసాగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి,మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేదా మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వేంకట్ రెడ్డి . బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలువెలి సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్ చంద్ర, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, ఏలేటి చంద్రరెడ్డి , శంకరపట్నం, మనకొండూర్ ,గన్నెరువరం బెజ్జంకి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,రాపాక ప్రవీణ్,నగునూరి శంకర్, కోలి పాక రాజు, నాయకులు దసరపు నరేందర్, కత్తి ప్రభాకర్ ,గొట్టే ముక్కల తిరుపతిరెడ్డి ,సొన్నకుల శ్రీనివాస్, బోణాల మోహన్ ,ఎర్రోజు లక్మన్ కోటా శ్రవణ్ రెడ్డి, కనుకం సాగర్, బీజిలి సారయ్య ,ప్రదీప్, పల్లె శివారెడ్డి ,అడప రవి, చిగురు శ్రీనివాస్, రాసమల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి.,దాసరి సంపత్, బొజ్జా సాయి ప్రకాష్, పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ




ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, తిమ్మాపూర్ నందు డిసెంబర్ 9 నుండీ ఫోటో గ్రఫీ మరియు వీడియో గ్రాఫి లో ఉచిత శిక్షణ ప్రారంభం అవుతోందనీ డైరెక్టర్ డి. సంపత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు కావున ఆసక్తి గల 18 సంవత్సరములు నిండి 45 సంవత్సరముల లోపు వారు (కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలకు చెందినా గ్రామీణ పురుషులు అయి ఉండాలి ధరకాస్తు తో పాటు సమర్పించ వలసిన ధృవీకరణ పత్రాలు %ూాజ%, మెమో , ఆధార్ కార్డు ,రేషన్ కార్డు , ఫోటోలు 4,బ్యాంకు పాస్ బుక్,జీరోక్స్ తీసుకొని శ్రీ చైతన్య విద్యా సంస్థలు, తిమ్మాపూర్ ,ఎదురుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, (ఎస్ బీ ఐ - ఆర్ సెటి) తిమ్మాపూర్ నందు డిసెంబర్ 7 లోపు అప్లికేషన్ పెట్టుకోగలరు .ఈ శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి కల్పించబడును .శిక్షణ అనంతరం సర్టిఫికేట్ ఇవ్వబడుతోందనీ డైరక్టర్ డి,సంపత్ తెలిపారు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ . 9849411002సమయం ఉదయము 9.30 am నుండి 5.30 pm

## ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందా శ్రీనివాస్ ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి,సైదాపూర్:



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన చందా శ్రీనివాస్ వైశ్య కుటుంబం నుంచి ప్రజాసేవలో నిబద్ధతతో అంచలంచెలుగా ఎదిగారు.వివిధ పదవుల్లో పనిచేసిన ఆయన ఆర్యవైశ్య కులానికి, సైదాపూర్ గ్రామ ప్రజలకు సేవలు చేసిన నేతగా గుర్తింపు పొందారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన చిరు వ్యాపారి కుటుంబానికి చెందిన చందా నందయ్య- భూలక్ష్మి దంపతులకు చందా శ్రీనివాస్ జన్మించారు. అట్టడుగు స్థాయి నుంచి తన చతురతతో, మేధాశక్తితో అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. సైదాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా 1995నుంచి 2023వరకు 29సంవత్సరాల పాటు పనిచేశారు.ఈ క్రమంలో ఆర్యవైశ్యుల కులానికి, వ్యాపారులకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ ముందు నడిచి వారి మన్ననలు పొందారు. 2019నుంచి 2024వరకు సైదాపూర్ సర్పంచిగా,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా పనిచేశారు.ఈ క్రమంలో గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపించి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా మండలంలోని గ్రామాల్లోని నెలకొన్న పలు సమస్యల పరిష్కారంలో పాలుపంచుకున్నారు.ఈ క్రమంలో గతంలో 40ఏళ్లుగా ఆర్యవైశ్య కుటుంబాలకు, ప్రజలకు సేవలు అందించడాన్ని గుర్తించిన సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ తనని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు.చందా శ్రీనివాస్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం పట్ల అటు హుస్నాబాద్ పట్టణంతోపాటు జిల్లా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, తను పుట్టి పెరిగిన గ్రామమైన సైదాపూర్ గ్రామంలో ప్రజలు, మండలంలోని పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా చందా శ్రీనివాస్ మాట్లాడుతూ... తన సేవలను గుర్తించి సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండ మల్లికార్జున్, కార్యదర్శి గంప శ్రీనివాస్,నాయకులు అయిత రత్నాకర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు వెన్నంటే నిలిచిన హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ నాయకులకు రుణపడి ఉంటానని తెలిపారు. తన మీద నమ్మకంతో ఈ పదవిని అందించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు తన వంతు సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ముసుగులు తొలగించేలా చర్యలు చేపట్టండి లేదంటే ఆందోళనలకు సిద్ధం

- తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన జేఏసి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందు నెలకొల్పిన మహనీయుల విగ్రహాలపై ముసుగులు తొలగించేందుకు అవసరమైన చర్యలుచేపట్టేలా ప్రభుత్వానికి నివేదించాలని తిమ్మాపూర్ జేఏసి నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందించారు.గత ప్రభుత్వంలో రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రాంల విగ్రహలపై ముసుగులు తొలగించడం లో జరుగుతున్న కాలయాపన పై అఖిల పక్ష పార్టీ లు, ప్రజాసంఘాలు, ప్రజాసామ్యవాదులంతా కలిసి ఇటీవల జేఏసిగా ఏర్పడిన క్రమంలో మొదటిసారిగా తహసీల్దార్ కు వినతి పత్రం ద్వారా కార్యాచరణ ప్రారంభించనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.విగ్రహాలపై ముసుగులు తీయకపోవడంతో మహనీయుల విగ్రహాలకు గౌరవం కల్పించడం లో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ముసుగులు తొలగించడంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో, స్థానికంగా ఏర్పడుతున్న సమస్యలపై ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను వినతిపత్రంలో కోరారు. జేఏసి కన్వీనర్లు శంకర్, దుండ్ర రాజయ్య, సుగుర్తి జగదీశ్వరాచారి, తీన్మార్ మల్లన్న సభ్యులు అఖిల్ పాషాలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాంల విగ్రహాలపై ముసుగులు తొలగించాలని ఏర్పాటు చేసిన జేఏసి వెనక ఎవ్వరి ప్రొద్భలం లేదని ముఖ్య నాయకులు గమనించాలని తెలిపారు. ఒక వారం పాటు శాంతియుత నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూడా కలుస్తామని అన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కనట్లాయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక గ్రామపంచాయతీ తీర్మానం తో అనుమతులిచ్చారని, కేవలం మహనీయుల విగ్రహాల విషయంలో ఎందుకు గ్రామ పంచాయతీ తీర్మానం ను పక్కన పెట్టుతున్నారని ప్రశ్నించారు. ముసుగులు తొలగించడం విషయం లో త్వరలో స్థానిక ఎమ్మెల్యే ను కలుస్తామని తెలిపారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడం తో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ వంతడుపుల సంపత్,సభ్యులు పార్నంది జలపతి, కొయడ మురళీ,బోయిని తిరుపతి, సందుపట్ల మల్లేశం,కొమ్ము సంపత్,తుర్పాటి అజయ్, గజా సాగర్,ఇనుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రజావాణి ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్



దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రారంభించినట్లు ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి కే.సబితా కుమారి తెలిపారు. జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు దివ్యాంగులకు ప్రజావాణి నిర్వహిస్తామని అన్నారు. మొదటివారం 4 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. త్వరలోనే వీటిని పరిష్కరిస్తామని తెలిపారు. వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబితా కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

## ఇథనాలు ఫ్యాక్టరీని రద్దు చేయాలని గుగ్గిళ్ళ గ్రామస్తుల నిరసన



(ప్రజా భూమి ప్రతినిధి బెజ్జంకి)

మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో నిర్మిస్తున్న గ్రీన్ వేస్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని గుగ్గిళ్ళ గ్రామస్తులు సోమవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ధీలవర్ పూర్లో ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసినట్టుగా మండల పరిధిలోని గుగ్గిళ్ళ గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని గుగ్గిళ్ళ గ్రామస్తులు రైతులు డిమాండ్ చేశారు. పరిశ్రమల అనుమతుల రద్దు కొరకు అందరూ చొరవ తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమ నుండి వెలువడే వ్యర్థాలతో ఆయా గ్రామాల ప్రజలు భవిష్యత్తులో చాలా ఇబ్బందులకు గురవుతారని, దీనివల్ల విడుదలయే కాలుష్యం వల్ల గ్రామాలలో భూములు సారవంతము కోల్పోయి రైతులకు తీవ్ర నష్టం వాటిళ్ళుతుందని,కంపని కలుషిత నీరు పంట పొలాలు కాలువకు విడుదలచేస్తే, తీవ్రంగా పంటనష్టం జరుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

- అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను.. నిర్లక్ష్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 259 దరఖాస్తులు రాగా, వీటిలో ప్రధానంగా భూ సమస్యల పరిష్కారానికి అధికంగా వచ్చాయి.అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 24 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 22, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 15, కరీంనగర్ రూరల్ తహేసీల్దార్ కార్యాలయానికి 17, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 15 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ.. సీఎం ప్రజా దర్బార్ లాగిన్ లో ఉన్న అన్ని అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు వచ్చిన పిటిషన్లు, పరిష్కరించిన వాటి వివరాల కాపీలను బుధవారం కార్యాలయానికి తీసుకురావాలని అన్ని మండలాల డిప్యూటీ తహసీల్దార్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ
- బెజ్జంకి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)





బెజ్జంకి మండలకేంద్రంలో గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుడానికి కృషి చేస్తూ పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ.ప్రజా ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొని 2కె రన్ ప్రారంభించారు.మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో గతంలో ఇచ్చిన హామీ మేరకు అసంపూర్తిగా ఉన్న డార్మెటరీ హాల్ నిర్మాణానికి 24 లక్షల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించారు.మెయిన్ రోడ్డుపై సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా,గత వర్షాకాల సమయంలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు అతి త్వరలోనే డ్రైనేజీకి ప్లానింగ్ చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.వీరితో ఏఎంసి చైర్మన్ పులి క్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,ద్యావనపల్లి శ్రీనివాస్,రావుల నర్సయ్య,అక్కరవేణి పోచయ్య,పోతిరెడ్డి మధు సుధన్ రెడ్డి,లింగాల శ్రీనివాస్,బైర సంతోష్,జెల్ల ప్రభాకర్,మిట్టపెల్లి చెన్నారెడ్డి, బోనగం రమేష్,ఇస్కిల్ల అయిలయ్య తదితరులు కలరు.

## ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి, కోనరావుపేట మండలాలకు కేంద్రాలకు అంబులెన్స్ మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబులెన్స్ మంజూరు చేయడం పట్ల వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్య వాదాలు చెబుతున్నారు.

# ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో విద్యార్థులకు కోచింగ్

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల యజమానులు చేయూతనివ్వాలని వారిని గతంలో కోరడం జరిగిందని తెలిపారు. ఇందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెడ్ ఎడ్ కోచింగ్ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. అల్ఫోర్స్, సెయింట్ జార్జ్, వివేకానంద, సాధన, నందిని వంటి విద్యాసంస్థలు ఐఐటి, ఒలంపియాడ్, బాస్కెట్ బాల్, మోరల్ ఎడ్యుకేషన్ టిఎస్ఆర్ జె సి వంటి వివిధ పోటీలకు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఎం. ఓ.యు ప్రకారం వారికి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులను వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని చూపాలని సూచించారు. ఏ పాఠశాలలో చదివినా పిల్లలంతా ఒకటేనని, వారి మధ్య ఐక్యతను పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టెడ్ ఎడ్ కోచింగ్ అందించేందుకు అనుమతి రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

- సీపీఐ నేతల డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని సీపీఐ మండల శాఖ నేతలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం గన్నేరువరం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో సీపీఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు చేస్తున్న రుణమాఫీ లో భాగంగా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం చాలా బాధాకరమని, పూర్తి స్థాయిలో రుణమాఫీ కానీ రైతులు చాలా మంది ఉన్నారని దీని పై సంబంధిత అధికారులు విచారణ జరిపించి వెంటనే రుణమాఫీ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని సీపీఐ నేతలు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, నాయకులు కూన మల్లయ్య, బోయిని మల్లయ్య, నయీమ్, కోర్వి చెంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ సప్తమ వార్షికోత్సవం

- కాంగ్రెస్ పార్టీతోనే మహిళాభివృద్ధి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:



మహిళా అభివృద్ధి సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని కొండయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన మా ఊరు మహాలక్ష్మి ఏడవ వార్షికోత్సవంలో గ్రామంలోని పదిమంది ఆడపిల్లలకు ఒక్కొక్కరికి 5 వేల ఫిక్స్ డిపాజిట్లను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డిపాజిట్ బాండ్లను అందించారు. మా ఊరు మహాలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగ గ్రామంలోని ఆడపిల్లలకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున డిపాజిట్లను చేస్తున్నట్లు రేండ్ల శ్రీనివాస్ పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా అభివృద్ధి సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయల కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా మా ఊరు మహాలక్ష్మి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలకు ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే సత్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురు మళ్ళ మనోహర్, వేముల భాస్కర్,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,సత్తు కనుకయ్య,దుబ్బాసి బుచ్చయ్య ,రేండ్ల రాజిరెడ్డి,అట్ల రాజిరెడ్డి,బూర్గు గంగన్న,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. హెచ్ఐవి వచ్చిన వారు క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంబించారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్ రమణ ప్రోగ్రామ్ అధికారులు, నర్సింగ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, ఐ.ఎం.ఏ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ ఫిలింభవన్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో హెచ్ఐవి వ్యాధి రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నదని పేర్కొన్నారు. దీనిపై ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి సోకిన వారు ధైర్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు మందులు వాడుతూ ఉండాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఫిలింభవన్ లో ఎయిడ్స్ నివారణ, కుష్టు వ్యాధి






కేసుల గుర్తింపు పక్షోత్సవాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలు, వాతావరణ మార్పులపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అని పేర్కొన్నారు. యువకుల్లో ముఖ్యంగా దీనిపై మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు గానూ టీకా తయారు చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. సుధ మాట్లాడారు. రోజురోజుకు ఎయిడ్స్ కేసులు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనంతరం విశిష్ట సేవలందించిన ఐసిటిసి కౌన్సిలర్లకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఎయిడ్స్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాలేజీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి, డా రవీందర్ రెడ్డి, ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి సురేందర్ రెడ్డి, పి.ఓ.ఎం. హెచ్. ఎన్ డా సనా జవేరియా, ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్, సెక్రెటరీలు డా. నరేశ్, కిషన్, పలు ఎన్జీవో సంఘాల ప్రతి నిధులు, ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు,, కాలేజీల విద్యార్థులు, హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలర్స్, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందిస్తాం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్



వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచితశిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ను అందజేయగా అందులో ఇప్పటికే 50000



మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థు లకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు. అభ్యర్థు లు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసు కోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు. హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీతో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఇందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.

# జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

- మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్8( ప్రజాభూమి

జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీచేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశంఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

# మైత్రిట్రాన్స్ క్లినిక్ని వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- జిల్లాలో వర్చువల్గా ప్రారంభించిన ముఖ్యమంత్రి



ప్రజాభూమి బ్యూరో, కరీంనగర్

కరీంనగర్ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్ ని ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మైత్రి ఫ్రాన్స్ క్లినిక్ లను, ప్రభుత్వ పారా మెడికల్ నర్సింగ్ కళాశాలలను సోమవారం ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలోని కొత్తపెల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నర్సింగ్ కళాశాలను, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నుండి వర్చువల్గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మైత్రి ట్రాన్స్క్లినిక్ను ఉద్దేశించి మాట్లాడారు. ట్రాన్స్ జెండర్ ల కోసం ఏర్పాటు చేసిన మైత్రి క్లినిక్ లో ట్రాన్స్ జెండర్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఆర్ఎంఓ నవీన, సఖి అడ్మిన్ లక్ష్మీ పాల్గొన్నారు.




తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం

# కరీంనగర్ జిల్లా కార్యవర్గం రద్దు



(ప్రజాభూమి ప్రతినిధి కరీంనగర్)

సోమవారం రాష్ట్ర తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం ఆదేశాల మేరకు కరీంనగర్ కరీంనగర్ టిఏవైఎస్ జిల్లా కమిటీ రద్దు చేస్తున్నట్టుగా తెలిపారు. జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేసేంతవరకు అధ్యక్షులు సముద్రాల అజయ్ కొనసాగుతారని ఆయన తెలిపారు జిల్లా కమిటీ ఎన్నికల తేదీ డిసెంబర్ 13 రోజున ఎన్నిక బడును రాష్ట్ర అధ్యక్షులు గజ్జల కాంతం ఆధ్వర్యంలో నూతన కమిటీ నిర్వహించబడును ఈ కార్యక్రమంనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మణ్,రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ గజ్జల ఆనందరావు,రాష్ట్ర కార్యదర్శి మీసాల సాయిలు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాదాసి ప్రభాకర్,మహిళా అధ్యక్షురాలు కొండ్ర సరూప,జిల్లా ప్రధాన కార్యదర్శులు చామన పల్లి శేఖర్,మానాల నారాయణ,మైసాని మనోహర్,జిల్లా ఉపాధ్యక్షులు నిరుకుల్ల అనిల్,ఎర్రోళ్ల ప్రశాంత్,జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి విజయోత్సవ సభను విజయవంతం చేయండి

- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

పెద్దపల్లి లో జరిగే విజయోత్సవ సభకు వేలాది ముందుగా తరలివచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా ప్రజలను కోరారు ఎమ్మెల్యే సత్యం.గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్త బాధ్యతతో తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 4వ తేదీన విజయోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ ఆశాదీపం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు.చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నినాదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కేకే మహేందర్ రెడ్డి పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఖబర్దార్..

- తస్మాత్ జాగ్రత్త
- బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్



ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆదివారం రోజున బీఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల పట్టణంలో బొల్లి రామ్మోహన్ అరెస్టు సందర్భంగా నిర్వహించిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కేకే మహేందర్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేసారని,ఇది రాజకీయ కక్ష సాధింపు కాదని,చట్టం తన పని తాను చేస్తుందని అన్నారు.అక్రమంగా భూములు ఆక్రమించడం వల్ల అరెస్టు చేయడం జరిగిందని,సిరిసిల్ల జిల్లాలో 1000 ఎకరాల భూమిని బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించారని,ఇసుక మాఫియా,భూమి మాఫియా, ఖనిజ మాఫియాని దోచుక తిన్నారని అన్నారు.ప్రతి విషయంలో బీఆర్ఎస్ పార్టీ అవినీతి ఆరోపణలు ఎక్కువ అయ్యాయని,అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.అలాగే నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణా ఆపినందుకు దళిత యువకులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించారని, కానీ కేకే మహేందర్ రెడ్డి 2001 నుంచి 23 సంవత్సరాలుగా ఇక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారు,గెలిచిన ఓడిన ఈ నియోజకవర్గాన్ని పట్టు వదలకుండా ప్రజలలో ఉంటున్నారని,కేటీఆర్ లాగా వారానికి రెండు రోజులు ఉంటా అని అబద్ధాలు చెప్పడం లేదని అన్నారు.ఇక్కడ ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ నిరంతరం 24 గంటలు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పని చేస్తూ ఉన్నారు.ఇట్టి ప్రాంతంలో కలెక్టర్ గానీ, కాంగ్రెస్ నాయకులు గాని పని చేస్తూ ఉంటే ఓర్వ లేక ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నం చేస్తూ ఉన్నారని బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.తోట ఆగయ్య నువ్వు తీట ఆగయ్యవు జాగ్రత్త ఖబర్దార్ అని,కేకే మహేందర్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఈ ప్రాంత ప్రజలు ఊరుకోరు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఉపముఖ్యమంత్రి పదవి రేసులో లేను

- షిండే తనయుడు శ్రీకాంత్ షిండే కీలక వ్యాఖ్యలు



ముంబై, డిసెంబర్ 2ప్రజాభూమి

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిపై, కేంద్రమంత్రి పదవిపై ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే తనయుడు శ్రీకాంత్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తగా ఏర్పడనున్న మహారాష్ట్ర ప్రభుత్వంలో తాను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయని, కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. మహాయుతి ప్రభుత్వం కొలువుదీరడానికి ముందు రకరకాల ప్రచారం జరుగుతోందని, కానీ ఆ కథనాలు నిరాధారమైనవన్నారు. తన తండ్రి ఏక్‌నాథ్ షిండే అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నట్లు చెప్పారు. గత లోక్ సభ ఎన్నికల తర్వాత తనకు కేంద్రమంత్రిగా అవకాశం వచ్చిందని, కానీ పార్టీ కోసం పని చేయాలనే ఉద్దేశంతో తాను ఆ పదవిని నిరాకరించానని అన్నారు. పదవి కావాలనే కోరిక తనకు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి మంత్రి పదవి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. తమ పార్టీ కోసం, అలాగే తన నియోజకవర్గం కోసం పని చేస్తానన్నారు. కొత్త ప్రభుత్వంలో తాను పదవిని చేపడతాననే ప్రచారం ఇప్పటికైనా ఆగిపోతుందని భావిస్తున్నానన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. సీఎం పదవి, మంత్రి పదవుల కేటాయింపులకు సంబంధించి చర్చల నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమవుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి పదవి సీఎం ఫడ్నవీస్‌కు ఖరారైంది. ఈ నేపథ్యంలో షిండే తనయుడు డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టవచ్చని ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయండి మహాప్రభో.




ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక చాలామంది నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక చదువుకు దూరమవుతున్నారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన కమిటీ చైర్మన్ చింతోజు బాలయ్య అన్నారు. ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, కరపత్రాల ద్వారా, ఫ్లెక్సీల ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి నిరసన తెలిపినప్పటికీ ఫలితం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో డిగ్రీ కళాశాల మంజూరు కోసం నిరసనలు చేపట్టినప్పటికీ వట్టి మాటలే మిగిలాయని, ప్రస్తుత పాలనలో ఉన్న ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తారని ఆ నమ్మకం మాకు ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన కమిటీ చైర్మన్ చింతోజు బాలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో చింతోజ్ బాలయ్య,మాజీ ఎంపీటీసీ కామిటికారి పద్మ,హరిబాబు, చింతోజు భాస్కర్,ఎదునూరి రామచంద్రం,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

గంగాధర గ్రామానికి చెందిన యువ నాయకులు ఠాగూర్ కాలుకి ఇటీవలే ఆపరేషన్ కాగా మిత్రమండలి సభ్యులైన ఠాగూర్ నివాసంకు వెళ్లి పరామర్శించిన మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి. అతని వెంట మిత్ర మండల సభ్యులైన సృజన్ రావు, నాగారపు సత్యం, మడ్లపెల్లి రమేష్, పెంచల మల్లేశం, మహేష్, సంజీవ్, నరేష్, ప్రశాంత్‌లు ఉన్నారు

# మహబూబ్‌నగర్ జిల్లాలో పోలిస్ యాక్ట్

- ఈనెల 30 వరకు అమలు
- జిల్లా ఎస్పీ డీ. జానకి వెల్లడి

మహబూబ్‌నగర్,డిసెంబర్ 2 ప్రజాభూమి



మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసులు ఆంక్షలు విధించింది. శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా అంతటా పోలీస్ యాక్ట్ 30ని అమలు చేస్తున్నారు. సోమవారం (డిసెంబర్ 2) నుంచి జనవరి 1 వరకు జిల్లా అంత ఆమలులో ఉండనున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ డీ. జానకి వెల్లడించారు. ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ఎలాంటి బహిరంగ సమావేశాలు కానీ, ఊరేగింపులు, ధర్నాలు జరుపకూడదని తెలిపారు. నిషేధిత ఆయుధాలైన కత్తులు, చాకులు, కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరాలకు పురిగొల్పే ఎలాంటి ఆయుధాలను వాడకూడదని చెప్పారు. భారీగా జనసమూహాన్ని పోగుచేసే సమావేశాలు, లౌడ్ స్పీకర్లు, డీజేలపై కూడా నిషేధం ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని తెలిపారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజాపాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు తెలంగాణను నిర్బంధంలోకి నెడుతున్నది. అధికారంలోకి రాగానే ప్రజాభవన్ వద్ద కంచెలు కూల్చి, ఇకపై ఆంక్షలు ఉండవంటూ హడావుడి చేసిన ప్రభుత్వం.. తాజాగా తన అసలు రంగును బయటపెట్టింది. తమ అసమర్థ పాలనను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పోలీసులను నమ్ముకుంటున్నది. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యాక్ట్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నది. అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంతోషాలను మింగేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రశ్నించే హక్కును కాలరాసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలు చేయగా, జిల్లాల్లోనూ పోలీస్ యాక్ట్‌ను విధిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలో నవంబర్ మొత్తం పోలీస్ యాక్ట్ అమలు చేశారు. కామారెడ్డి జిల్లాలో గత నెల 7 వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది. కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పటివరకు అధికారికంగా 13 జిల్లాల్లో పోలీస్ యాక్ట్‌ను అమలు చేయగా, అనధికారికంగా 20కి పైగా జిల్లాల్లో పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి.

# వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య




ములుగు, డిసెంబర్ 2 ప్రజాభూమి

ములుగు జిల్లా వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అయితే ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరు కొనసాగింది. ఇరువర్గాల మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు.

రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సమీప గ్రామాల ప్రజలు చెప్తున్నారు. చెల్పాక పంచాయతీ పరిధిలోని పోలుకమ్మ వాగు గొత్తికోయగూడేనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం పుల్లలమెద తోగు సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శబరీశ్ పరిశీలించారు. మృతుల్లో నర్సంపేట-ఇల్లందు ఏరియా దళ కమాండర్ కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), డివిజన్ కమిటీ సభ్యుడు ఏగోలోపు మల్లయ్య అలియాస్ కోటి (43), ఏరియా కమిటీ సభ్యురాలు ముసకి జమున (23), ఏరియా కమిటీ సభ్యుడు కరుణాకర్ (22) ఉన్నట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ వెల్లడించారు. మిగిలిన వారిని గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒకరోజు ముందు మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ దెబ్బ కోలుకోలేని దెబ్బతగిలింది.

# డివైడర్ నుంచి జంప్ చేసిన కారు

అహ్మదాబాద్, డిసెంబర్ 2 ప్రజాభూమి

మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు డ్రైవ్ చేశాడు. ఆటోను తప్పించబోయి వేగంగా డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో గాల్లోకి లేచిన ఆ కారు అవతల రోడ్డులోకి జంప్ చేసింది. ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. దానిపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం అర్ధరాత్రి వేళ నరోడా-దేహ్‌గామ్ రోడ్డులో హ్యుందాయ్ క్రెటా కారు వేగంగా ప్రయాణించింది. ముందున్న ఆటోను ఓవర్ టేక్ చేసేందుకు కారు డ్రైవర్ ప్రయత్నించాడు. కాగా, ఆ కారు అదుపు తప్పింది. డివైడర్ పైనుంచి దూకి అవతల రోడ్డులోకి వెళ్లింది. కొన్ని సెకన్లు గాలిలో ఉన్న ఆ కారు ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. దానిపై ప్రయాణించిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి మరణించారు. మరోవైపు ఇది చూసి స్థానికులు షాక్ అయ్యారు. వెంటనే కారు వద్దకు వెళ్లారు. కారును ర్యాష్‌గా డ్రైవ్ చేసిన డ్రైవర్ గోపాల్ పటేల్‌ను పట్టుకుని కొట్టారు.

## అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి

# కర్ణాటక సీఎం శంకుస్థాపన



బెంగళూరు, డిసెంబర్ 2 ప్రజాభూమి

కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించాలన్న దీర్ఘకాలిక డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. ఈ మేరకు 'కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డు' నుంచి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోషియేషన్‌కు భూకేటాయింపు జరిగింది. స్టేడియం నిర్మాణానికి మొత్తం 41 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సోమవారం ఉదయం తుమకూరులో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. మొత్తం 41 ఎకరాల్లో నిర్మించనున్న ఈ స్టేడియాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు మొత్తం రూ.150 కోట్లు వ్యయం కానున్నట్లు అంచనా వేశారు. స్టేడియం పూర్తయితే ఇక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

- తెలంగాణ పల్లె తనం ఉట్టిపడేలా రూపకల్పన
- హైదరాబాద్ నగర శివార్లలలో సిద్ధమౌతోన్న విగ్రహం
- అత్యంత గోప్యంగా డిజైన్ తయారు

హైదరాబాద్,డిసెంబర్8ప్రజాభూమి



తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.

# డ్యూటీకి వెళ్తూ.. అనంతలోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి



న్యూఢిల్లీ, డిసెంబర్ 2 ప్రజాభూమి

శిక్షణ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరేందుకు వెళ్తున్న ఓ ఐపీఎస్ ఆఫీసర్‌ని మృత్యువు వెంటాడింది. రోడ్డు ప్రమాదంలో సదరు ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయాడు. విధుల్లో చేరాల్సిన అతను విగతజీవిగా మార్చురీలో చేరాడు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన హర్ష వర్ధన్ (26) సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు. కర్ణాటక కేడర్‌లో ఐపీఎస్‌కు ఎన్నికైన అతను.. మైసూరులోని కర్ణాటక పోలీస్ అకాడమీలో తన నాలుగు వారాల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో హసన్ జిల్లాలో ప్రొబేషనరీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా అతనికి తొలి పోస్టింగ్ వచ్చింది. సోమవారం డ్యూటీలో రిపోర్ట్ చేయాల్సి ఉంది. దీంతో అతను ఆదివారం రాత్రి అక్కడికి పయనమయ్యారు. ఇంతలో మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో వెంటాడింది. సోమవారం తెల్లవారుజామున ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారు టైరు ఒక్కసారిగా పేలింది. అనంతరం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటిని, ఆపక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో హర్ష వర్ధన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాద తీవ్రత కారణంగా అతను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# హైదరాబాద్‌ను కాపాడాలనే హైడ్రా

- హైడ్రాకు తూట్లు పొడిచే ప్రయత్నాలు
- బీఆర్ఎస్ సినిమాకు శుభం కార్డు పడింది
- సమగ్ర సర్వేను అటకెక్కించిన బీఆర్ఎస్
- తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు



హైదరాబాద్, డిసెంబర్ 2 ప్రజాభూమి

హైదరాబాద్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే హైడ్రాను తీసుకువచ్చామని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. దీనికి కూడా తూట్లు పొడిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొన్నేళ్లపాటు కేబినెట్లో మహిళలకు చోటు కల్పించని పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర సర్వే చేయించి ఆ తర్వాత దానిని అటకెక్కించారని విమర్శించారు. బీసీలకు బీఆర్ఎస్ అనుకూలమా? కాదా? చెప్పాలని నిలదీశారు. దామాషా పద్ధతిలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఫలాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే తాము బీసీ గణన చేపడుతున్నట్లు చెప్పారు.బతుకమ్మ చీరల పేరిట గత ప్రభుత్వం నేతన్నల జీవితాలను ఆగం చేసిందన్నారు. సూరత్ నుంచి చీరలను తెచ్చి ఇచ్చారని మండిపడ్డారు. ఆ చీరలు కూడా మహిళలు కట్టుకోవడానికి ఉపయోగపడలేదని... పంటచేలలో బెదురు పెట్టేందుకు ఉపయోగపడ్డాయని విమర్శించారు. ఒక్క డీఎస్సీ ఇవ్వని ప్రభుత్వం కేసీఆర్‌దే అన్నారు. గ్రూప్-1 పేపర్లు లీక్ చేసిన చరిత్ర ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సినిమాకు శుభం కార్డు పడిందని చురక అంటించారు.

# సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

## - రెండు వారాల వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశం

అమరావతి, డిసెంబర్ 2 ప్రజాభూమి

వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. టీడీపీ, వైసీపీ నేతలపై అసభ్యకర పోస్టులను పెట్టిన కేసుల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ లను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్ ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టులో పిటిషన్లు వేసుకోవాలని సూచించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. భార్గవరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్, ఏపీ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని సిబాల్ అన్నారు. చట్టాలు ఎప్పటివనేది ముఖ్యం కాదని... మహిళలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను చూడాలని లూథ్రా చెప్పారు. దర్యాప్తుకు కూడా భార్గవరెడ్డి సహకరించడం లేదని... సుప్రీంకోర్టు ముందు కూడా అనేక విషయాలను గోప్యంగా ఉంచారని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పందిస్తూ... అసభ్య వ్యాఖ్యలు చేసే ఎవరైనా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించింది.

# తెలంగాణ అంటే మొదటిగా గుర్తొచ్చేది కేసీఆరే

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్,డిసెంబర్ 2 ప్రజాభూమి

తెలంగాణ అంటే అందరికీ గుర్తొచ్చే పేరు కేసీఆర్.. టీఆర్ఎస్ అంటే గుర్తొచ్చే పేరు కేసీఆర్.. కానీ తెలంగాణ భవన్ అంటే అందరికీ గుర్తొచ్చే పేరు ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి పేరు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ భవన్‌లో ఎవరున్నా లేకపోయినా.. శ్రీనివాస్ రెడ్డి ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 దాకా ఉండి పోయేవారు. జల దృశ్యం కావొచ్చు.. తెలంగాణ భవన్ కావొచ్చు.. ఎక్కడైనా సమయపాలన కచ్చితంగా పాటించేవారు. జలదృశ్యం టు తెలంగాణ భవన్..ఇదీ శ్రీనివాస్ రెడ్డి ప్రస్థానం అని హరీశ్‌రావు ప్రశంసించారు. చాలా మందికి రాజకీయాల్లోకి రావాలని ఉంటుంది. ఇలా వచ్చే వారిలో ఒక్కొక్కరికి కొన్ని లక్ష్యాలు ఉంటాయి. ఆ మాదిరిగానే శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రావాలనే ఆకాంక్షతో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. జలదృశ్యంలో పార్టీ పెట్టాక మూడో రోజు శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి కలిసి కేసీఆర్‌ను పరిచయం చేసుకున్నారు.




1999లో వెటర్నరీ ప్రొఫెసర్‌గా రిటైర్ అయ్యాను. 1969లో తెలంగాణ కోసం పోరాడి జైలుకు వెళ్లాను అని శ్రీనివాస్ రెడ్డి కేసీఆర్‌కు చెప్పారు. అప్పుడే బాగా కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి అని రామ్మోహన్ రెడ్డి కేసీఆర్‌తో అన్నారు. ఆ నిమిషం నుంచే ఆఫీసు సెక్రటరీగా మారిపోయారు శ్రీనివాస్ రెడ్డి. పార్టీతో ఇవాళ్టి వరకు 25 ఏండ్ల ప్రస్థానం శీనన్నది. ఆయనంటే అందరికీ గౌరవం. ఆయన ముఖంలో కోపం గానీ, తక్కువ చేసి మాట్లాడడం కానీ, పరుషపదజాలం కానీ ఆయన నోట ఎప్పుడూ వినలేదు. 25 ఏండ్లలో ప్రేమ, చిరునవ్వు, ఓపిక, మంచినతం చూశాను తప్ప కోపం చూడలేదు అని హరీశ్‌రావు తెలిపారు. వెటర్నరీ కాలేజీ విద్యార్థి నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీనివాస్ రెడ్డి. చెన్నారెడ్డి నాయకత్వంలో ఉద్యమం చేసి జైలుకు వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే బలమైన ఆకాంక్షలో ఉండే కాబట్టి కేసీఆర్ నాయకత్వంలో పని చేశారు. శ్రీనివాస్ రెడ్డి అంటే ట్రిపుల్ డీ.. డిటర్మినేషన్, డెడికేషన్, డీవోషన్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే డిటర్మినేషన్, బాధ్యతగా, నీతిగా, నిజాయితీగా పని చేయాలనే డెడికేషన్, కేసీఆర్ పట్ల దైవంగా పని చేయాలనే డీవోషన్ శ్రీనివాస్ రెడ్డిలో ఉన్నాయి. కేసీఆర్ ఈజ్ రైట్.. మై బాస్ అనే డివోషన్‌తో ఉండేవారు శ్రీనివాస్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేసీఆర్ కష్టాలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి. కేసీఆర్ పోరాటం, ఆమరణ నిరాహార దీక్షను దగ్గరుండి చూశారు. 2001 నుంచి ఒడిదొడుకులు, రాష్ట్ర సాధనలో వ్యూహాలు, కృషి, జేఏసీ ఏర్పాటుకు సాక్ష్యం కాబట్టి.. ఒక పుస్తకం రాయాలని శ్రీనివాస్ రెడ్డిని కోరుతున్నాను. కేసీఆర్‌కు ఎంతో నమ్మకంగా పని చేశారు శ్రీనివాస్ రెడ్డి. కేసీఆర్ కూడా భావోద్వేగానికి లోనయ్యారు. వారికి తెలంగాణ భవన్‌లో, వరంగల్‌లో వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేయాలని కేసీఆర్ ఆదేశించారని హరీశ్‌రావు తెలిపారు.

# నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 2 ప్రజాభూమి

సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరులు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచి పెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద



పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు.. అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా.. అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్‌కు భరోసాఎవ్వరు.. హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల రాసైతరు మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు అని రేవంత్‌రెడ్డిని ప్రవీణ్‌కుమార్‌ప్రశ్నించారు.

# సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

- అర్హులైన వారికి మంజూరు చేస్తామన్న ఏపీ ప్రభుత్వం

అమరావతి, డిసెంబర్ 2 ప్రజాభూమి

తెలుగు ప్రజలకు పెద్ద పండగైన సంక్రాంతికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని కోట్లాది కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియనున్నాయి. ఓ వైపు ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం సంక్రాంతి పండగకు ప్రజలకు భారీ కానుకను ప్రకటించింది. రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించడంతో పాటు పాత కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు



డిసెంబర్ 2వ తేదీ నుంచే అప్లికేషన్ల ప్రక్రియ ప్రారంభించింది. అర్హత ఉన్న వారు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వివరాలన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హత ఉన్న వారికి నూతన కార్డులను మంజూరు చేస్తారని వెల్లడించింది. ఈ మేరకు బడ్జెట్‌ను కూడా విడుదల చేసింది

# సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 ప్రజాభూమి

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.

## మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

- పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ
- నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు
- సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!



న్యూఢిల్లీ, డిసెంబర్ 2 ప్రజాభూమి

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీనిపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం ఇద్దరు పరిశీలకులను నియమించింది. మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్టే. నూతన సీఎం బీజేపీ నుంచే వస్తారని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకా రోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దరేకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను నేడు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయస్థాయి అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలుస్తోంది.

# పీడీఎస్ బియ్యం తరలింపు వెనుక పెద్ద మాఫియా

- ఇదో జాతీయస్థాయి కుంభకోణం
- నిజాలు నిగ్గు తేల్చాలని వైఎస్ షర్మిల డిమాండ్

అమరావతి, డిసెంబర్ 2 ప్రజాభూమి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొన్నిరోజుల కింద కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పీడీఎస్ బియ్యం విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా ఉందని, ఇదో జాతీయస్థాయి కుంభకోణం అని పేర్కొన్నారు. అక్రమ బియ్యాన్ని పట్టుకునేందుకు బోట్లు వేసుకుని సముద్రంలో హడావిడి చేయడం కాదు... నిజాలు వెలికి తీయాలి... ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల స్పష్టం చేశారు. "పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ప్రజా ప్రతినిధుల హస్తం ఉంది. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండడంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది! గత మూడేళ్లలో ఏపీలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయింది. దీన్ని బట్టే మన చెక్ పోస్టుల పనితీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం పోర్టుల వరకు ఎలా వెళుతోంది? గత ప్రభుత్వ పెద్దలకు రైస్ మాఫియాతో లింకులు ఉన్నాయా? ఇందులో మిల్లర్ల చేతివాటం ఉందా? రేషన్ డీలర్ల మాయాజాలమా? ప్రతి రోజు తనిఖీల సంగతేంటి? ఈ నిజాలు వెలికితీయాల్సిన అవసరం ఉంది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి. లేకపోతే విచారణ బాధ్యతలు సీబీఐకి




అప్పగించండి. ఏపీ అంటే అన్నపూర్ణమ్మ... మనది ప్రపంచానికి అన్నం పెట్టే రాష్ట్రం. అలాంటి రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. కష్టపడి పంట పండించే రైతుకు కన్నీళ్లు దక్కుతుంటే... బియ్యం అక్రమార్కులకు కాసులు దక్కుతున్నాయి... ఇదీ మన రాష్ట్ర దుస్థితి" అంటూ షర్మిల సోషల్ మీడియాలో ధ్వజమెత్తారు. తన పోస్టుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను ట్యాగ్ చేశారు.

ప్రజాభూమి

# భారత టెస్టు జట్టు భవిష్యత్తు సారథి బుమ్రా

## - ఛెతేశ్వర్ పుజారా కితాబు




భారత టెస్టు జట్టు భవిష్యత్తు సారథి స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అని సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా అన్నాడు. సుదీర్ఘ కాలం భారత జట్టును బుమ్రా నడిపిస్తాడని తెలిపాడు. బుమ్రా జట్టు మనిషి అని, తన ప్రదర్శన గురించి కాకుండా జట్టు లాభం గురించి ఆలోచిస్తాడని పేర్కొన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ దూరమవ్వడంతో, టీమిండియాను బుమ్రా గొప్పగా నడిపించిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన అనంతరం తీవ్ర ఒత్తిడిలో బరిలోకి దిగిన భారత్‌ను బుమ్రా నడిపించిన తీరుపై ప్రశంసలు వచ్చాయి. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై టీమిండియా 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటింది. "బుమ్రా సుదీర్ఘ కాలం భారత కెప్టెన్‌గా ఉంటాడనడంలో ఎలాంటి సందేహం లేదు. సొంతగడ్డపై కఠిన సిరీస్ (న్యూజిలాండ్)ను ఎదుర్కొన్న అనంతరం, ఆస్ట్రేలియాలో తొలి టెస్టు ఆడిన విధానం అసాధారణం. బుమ్రాకు జట్టును నడిపించే సామర్థ్యం ఉంది. అతను టీమ్ మ్యాన్. అతన్ని చూడిండి.. తన గురించి మాత్రమే ఎప్పుడు మాట్లడడు. జట్టు గురించి, ఇతర ఆటగాళ్ల గురించే మాట్లాడతాడు"

"కొన్ని సందర్భాల్లో ఆటగాళ్లకు సలహాలు అవసరం ఉండవు. దానిని బుమ్రా అంగీకరిస్తాడు. ఇక అనుభవజ్ఞులు ఉన్నప్పుడు అతను మౌనంగా ఉంటాడు. అతను మంచి కెప్టెన్ అనడానికి ఇదే సంకేతం. అతను కిందిస్థాయి నుంచి పైకి వచ్చాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లతో సరదాగా ఉంటాడు. సాయం చేయడానికి ఆతృతగా ఉంటాడు. అతను ఎంతో మంచి వ్యక్తి. క్రికెట్ అవతల కూడా అతని వ్యక్తిత్వం వినయంగానే ఉంటుంది" అని పుజారా పేర్కొన్నాడు. కాగా, బుమ్రా నుంచి రోహిత్ టీమిండియా సారథి బాధ్యతలు తిరిగి అందుకున్నాడు. అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రెండో టెస్టు నుంచి జట్టును నడిపించనున్నాడు. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ మ్యాచ్ భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుంది

# ఫుట్‌బాల్ టోర్నమెంట్లో అభిమానుల మధ్య ఘర్షణ

## - వందమందికి పైగా మృతి, మృతుల సంఖ్య పెరిగే అవకాశం



గినియాలో మిలిటరీ జుంటా నేత మమాడి దౌంబోయ గౌరవార్థంగా ఎన్‌జెరెకోర్‌లో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో అభిమానుల మధ్య ఘర్షణ చెలరేగడంతో దాదాపుగా వందమందికి పైగా మృతి చెందారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గినియా మిలిటరీ జుంటా నేత మమాడి దౌంబోయ గౌరవార్థంగా ఓ టోర్నమెంట్ నిర్వహించారు. అసలేం జరిగిందంటే.. సెప్టెంబర్ 2021 తిరుగుబాటులో అధికారాన్ని చేజిక్కించుకుని, తనను తాను అధ్యక్షుడిగా ప్రకటించుకున్న గినియా జుంటా నాయకుడు మామాడి డౌంబౌయా గౌరవార్థం జెరెకొరె నగరంలో ఓ ఫుట్ బాల్?టోర్నమెంట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఓ మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్‌లో రిఫరీ తీసుకున్న నిర్ణయం వివాదస్పదంగా మారింది. రిఫరీ నిర్ణయానికి వ్యతిరేకిస్తూ ఓ జట్టు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. మరోవైపు అవతల జట్టు అభిమానులు కూడా ప్రతిదాడి చేయడానికి గ్రౌండ్‌లో అడుగుపెట్టారు.ఇది చివరికి మారణ హోమంగా మారింది. ఇరు జట్ల అభిమానులు మధ్య మొదలైన గొడవ వీధుల్లోకి వ్యాపించింది. తీవ్ర హింసాత్మకంగా మారింది. సమీపంలో ప్రాంతమంతా రక్తసిక్తంగా మారింది. ఇరు జట్ల అభిమానులు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను కూడా ధ్వంసం చేశారు. దానికి నిప్పంటించారు. "ఆసుపత్రిలో, దాని చుట్టూ కనుచూపు మేరలో మృతదేహాలు వరుసగా ఉన్నాయి. క్షతగ్రాతులు భారీ సంఖ్యలో ఉన్నారు. మార్చురీ నిండిపోయింది. సుమారు 100 మంది చనిపోయారు" అని స్థానిక వైద్యుడు తెలిపారు.

# కేకేఆర్ కెప్టెన్సీ రేసులో రహానే ముందంజ

## - ఢిల్లీ కెప్టెన్సీ రేసు నుంచి కేఎల్ రాహుల్ ఔట్..?



ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్ల కోసం చాలా జట్లు గందరగోళానికి గురవుతున్నాయి. ఇప్పుడు కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా అదే సమస్యను ఎదుర్కొంటోంది. గత సీజన్ వరకు జట్టుకు నాయకత్వం వహించిన శ్రేయస్ అయ్యర్‌ను జట్టును తప్పించి, కొత్త కొత్త కెప్టెన్ కోసం అన్వేషిస్తోంది. వేలంలో కోల్‌కతా యాజమాన్యం వెంకటేశ్ అయ్యర్‌ను భారీ మొత్తమైన రూ.23.75 కోట్లకు కొనుగోలు చేయగా, అజింక్య రహానేను రూ.1.5 కోట్ల బేస్ ప్రైజ్‌తో సొంతం చేసుకుంది. తొలుత కెప్టెన్సీ బాధ్యతలు వెంకటేశ్ అయ్యర్‌కు అప్పగిస్తారని భావించినా, అనుభవం ఉన్న రహానె వైపు ఫ్రాంచైజీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. టీమిండియాకు పలు సార్లు నాయకత్వం వహించిన రహానె, తన నైపుణ్యాన్ని ఇప్పటికే నిరూపించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో ముంబయి జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. అతని అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని, రహానెకు కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించేందుకు కోల్‌కతా 90 శాతం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వెంకటేశ్ అయ్యర్ కూడా కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే అతడిని వైస్ కెప్టెన్‌గా ఉంచి, రహానెకు పూర్తిస్థాయి నాయకత్వం అప్పగించాలనే ఆలోచనలో కేకేఆర్ యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక మీడియా కథనం ప్రకారం రహానెను కెప్టెన్సీకి ఎంపిక చేయడం కోసం ప్రత్యేకంగా వేలంలో కొనుగోలు చేసినట్లు ఫ్రాంచైజీ వెల్లడించింది. జట్టులో ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయడంలో రహానే అనుభవం కీలకంగా మారనుంది. మరి కేకేఆర్ ఈ కీలక నిర్ణయాన్ని అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలం తర్వాత, ఇప్పుడు చాలా జట్ల ముందు ఉన్న అతిపెద్ద సవాలు ఏంటంటే.. తమ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని చేయాలి? అంటూ వినిపిస్తోన్న ప్రశ్నలు. ఈ క్రమంలో ప్రస్తుతం కెప్టెన్ కోసం వెతుకుతున్న జట్లను ఓసారి పరిశీలిస్తే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ ముందున్నాయి. మిగతా జట్లైనా సన్‌రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్), గుజరాత్ టైటాన్స్ (శుభ్‌మన్ గిల్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్) జట్లకు మాత్రమే కెప్టెన్లు ఉన్నారు. ఇక ఢిల్లీ క్యాపిట్స్ విషయానికి వస్తే.. జట్టులో కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్ కెప్టెన్సీ మెటీరియల్‌తో సిద్ధంగా ఉన్నారు. అక్షర్ పటేల్ కూడా కెప్టెన్సీకి పోటీదారుగా నిలిచాడు. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్సీపై ఇప్పటి వరకు ఉత్కంఠ నెలకొంది. అక్షర్ పటేల్ (16.50 కోట్లు), కుల్దీప్ యాదవ్ (13.25 కోట్లు), ట్రిస్టన్ స్టబ్స్ (10 కోట్లు), అభిషేక్ పోరెల్ (4 కోట్లు)లను ఢిల్లీ క్యాపిటల్స్ తన వద్ద ఉంచుకుంది. ఐపీఎల్ వేలంలో ఢిల్లీ జట్టు కేఎల్ రాహుల్‌ను రూ.14 కోట్లకు కొనుగోలు చేసింది.

# సెంచరీతో దుమ్మురేపిన మహ్మద్ అమన్



షార్జా క్రికెట్ స్టేడియం క్రికెట్ స్టేడియంలో అండర్-19 ఆసియా కప్ 2024 ఎనిమిదో మ్యాచ్‌లో టీమిండియా జపాన్‌తో తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు మహ్మద్ అమన్ అజేయ సెంచరీతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో అమన్‌తో పాటు వసైకర్ ఆయుష్ మ్మత్రే, కేపీ కార్తికే అర్ధ సెంచరీలు చేశారు. అతనితో పాటు జట్టులోని ఇతర బ్యాట్స్‌మెన్‌ల సహకారంతో జట్టు స్కోరు 300 దాటింది. ఈ మ్యాచ్‌లో జపాన్ టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తదనుగుణంగా ఆయుష్ మ్రే, వైభవ్ సూర్యవంశీ మరోసారి టీమ్ ఇండియాకు ఓపెనర్లుగా నిలిచారు. పాకిస్థాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో శుభారంభం అందించడంలో విఫలమైన ఈ జోడీ జపాన్‌పై తొలి వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. కానీ, వైభవ్ సూర్యవంశీ శుభారంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. పాకిస్థాన్‌పై సింగిల్‌తో పెవిలియన్ చేరిన వైభవ్ సూర్యవంశీ జపాన్‌పై 23 పరుగులు చేశాడు. ఆయుష్ మ్హాత్రే కూడా 54 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, అతను కొన్ని ఓవర్ల తర్వాత తన వికెట్‌ను కోల్పోయాడు. మూడో స్థానంలో వచ్చిన ఆంద్రీ సిద్ధార్థ్ 35 పరుగుల వద్ద పెవిలియన్ చేరగా, కేపీ కార్తికేయ 49 బంతుల్లో 57 పరుగులు చేశాడు. ఈ క్రమంలో దిగిన నిఖిల్ కుమార్ 17 బంతుల్లో 12 పరుగులు చేశాడు. ఒక దశలో భారత్ 46 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. ఆ తర్వాత హార్దిక్ రాజ్, మహ్మద్ అమన్ చివరి 4 ఓవర్లలో 50 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివరగా, మహ్మద్ అమన్ 118 బంతుల్లో 7 ఫోర్లతో అజేయంగా 122 పరుగులు చేయగా, హార్దిక్ రాజ్ 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. జపాన్ తరపున కీఫర్ యమమోటో-లేక్, హ్యూగో కెల్లీ చెరో 2 వికెట్లు తీయగా, ఆరవ్ తివారీ, చార్లెస్ హింజ్‌లు తలో వికెట్ తీశారు.

### నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు..

# తమన్నా



రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.

### భక్తకన్నప్పలో మోహన్‌బాబు

## మనమరాళ్లు ఫస్ట్ లుక్ రిలీజ్



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విష్ణుతో పాటు, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, ముఖేష్ రిషి తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మంచు ఫ్యామిలీ నుంచి మరో ఇద్దరిని పరిచయం చేసింది. ఈ సినిమాలో ఇప్పటికే మంచు విష్ణు కొడుకు నటిస్తుండగా.. తాజాగా మంచు విష్ణు ఇద్దరు కూతుళ్లు అయిన అరియానా, వివియానా కన్నప్ప సినిమాలో నటిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం అరియానా, వివియానా పుట్టినరోజు సందర్భంగా.. ఈ విషయాన్ని మోహన్ బాబు తెలుపుతూ.. కన్నప్ప సినిమాతో నా మనవరాల్లు అరియానా, వివియానా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నందుకు ఆనందిస్తున్నాను. నటనపై వాళ్లకు ఉన్న అభిరుచి చూసి నాకెంతో గర్వంగా ఉంది. పరిశ్రమలో వారికి గుర్తింపురావాలని ఎంతోమందిలో స్ఫూర్తి నింపాలని కోరుకుంటున్నా అని మోహన్ బాబు రాసుకోచ్చారు.




## 8 ఏండ్ల తరువాత ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం. దాదాపు 8 ఏండ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు ఉపేంద్ర. మనోహరన్- శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి వార్నర్ పేరిటా టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. గ్లోబల్ వార్మింగ్, ఏఐ, కరోనా, ఆర్థిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధాలతో ముగిసిన అనంతరం 2040లో భూమి ఎలా ఉండబోతుంది.. ప్రజలు ఎలా జీవిస్తున్నారు. భూమిని కాపిటలిస్ట్‌లు లాక్కోని ఎలా నాశనం చేశారు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ వరల్డ్‌లో ఉపేంద్ర పవర్‌ఫుల్ రోల్‌గా కనిపించబోతున్నాడు. మరోవైపు ఈ సినిమాను డిసెంబర్ 20 న తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే శ్రీలీల సందడి

టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు. మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.



### ఎప్పుడూ టచ్ చేయని

## జానర్‌తో వరుణ్‌తేజ్



మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని, సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే వరుణ్ తేజ్ ప్రస్తుతం యాక్షన్ సినిమాలను పక్కనపెట్టి కొత్త జానర్‌లో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న దర్శకుడు మేర్లపాక గాంధీతో వరుణ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మూవీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు సమాచారం.. మెగా హీరో వరుణ్ తేజ్ కూడా ఫస్ట్ టైం ఈ జానర్‌లో సినిమా చేయబోతున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి నెలలో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు సమాచారం. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి.

### అబ్బా అనిపించే

## హెబ్బా క్లోజప్ క్లిక్స్



కన్నడ చిత్రం 'అద్యక్ష' తో నటనా రంగంలో అడుగు పెట్టిన హెబ్బా పటేల్ తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమె నటించిన 'కుమారి 21ఎఫ్' సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈతరం అమ్మాయిలకు రూపంగా హెబ్బా పటేల్ ఆ సినిమాలో కనిపించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా తెలుగులో మొదటి సినిమానే అయినా భలే నటించింది అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అలాంటి మోడ్రన్ పాత్రల్లో నటించేందుకు అమ్మాయిలు కాస్త ఇబ్బంది పడుతారు. కానీ హెబ్బా పటేల్ మాత్రం ఈజీగా నటించి మెప్పించింది. అందుకే ఆ సినిమాతో టాలీవుడ్ నుంచి మంచి ఆఫర్లు దక్కించుకుంది. హెబ్బా పటేల్ కి తెలుగులో ఆ తర్వాత చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ అదృష్టం కలిసి రాలేదు. దాంతో ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. అయినా సినిమా ఇండస్ట్రీని వదలకుండా ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. సినిమాలు సిరీస్‌లు అంటూ చాలానే ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు అందాల ఆరబోత చేయడంతో పాటు చాలా రకాలుగా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇప్పుడు మరోసారి ఈమె ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తాజాగా చీర కట్టులో ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ అమ్మడి చీర కట్టు క్లోజప్ క్లిక్స్‌కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంతటి అందగత్తెకు టాలీవుడ్ నుంచి సరైన ఆఫర్లు రాలేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటే, హెబ్బాకి కనీసం లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో మరిన్ని ఆఫర్లు వచ్చి ఉండాల్సింది అంటున్నారు. కొన్ని సినిమాల్లో నటనతో హెబ్బా వావ్ అనిపించింది. అందంతోనూ అబ్బా అనిపించింది. అలాంటి హెబ్బా పటేల్ కి కాలం కలిసి రాలేదు, సినిమాల్లో ఇకపై అయినా మరిన్ని ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగులో ఈమె ఈడో రకం ఆడో రకం, ఎక్కడికి పోతావు చిన్నవాడా, అంధగాడు, 24 కిస్సెస్ తో పాటు ఇంకా పలు సినిమాల్లో నటించింది. ఇతర భాషల్లోనూ ఈమె నటించడం ద్వారా గుర్తింపు లభించింది. ప్రస్తుతం తెలుగులో పెద్దగా సినిమాలు చేయడం లేదు, కానీ కోలీవుడ్‌లో మాత్రం ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి. అక్కడ మూడు సినిమాల్లో ఒకటి రెండు హిట్ అయినా కచ్చితంగా మరిన్ని సినిమా ఆఫర్లు అక్కడ దక్కే అవకాశాలు ఉన్నాయి. పైగా తమిళ ప్రేక్షకులను మెప్పించే విధంగా ఇలాంటి అందమైన చీర కట్టు ఫోటోల్లో కనిపిస్తే మరిన్ని ఆఫర్లు రావడం ఖాయం.